ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ :11.02.2026 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్, చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి సగటున 62.09 శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.
2. నిధులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరో మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ప్రకటన చేయడం అనాలోచిత చర్య అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
3. రాష్ట్రానికి చెందిన పలు స్థానిక సంస్థలకు జాతీయ స్థాయిలో పురస్కారాలు దక్కాయి.
4. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ రాష్ట్రంలోని శైవ క్షేత్రాలకు 2 వేల 243 ప్రత్యేక బస్సులు నడుపుతుంది.

------------------------

**ELECTION**

రాష్ట్రంలో 7 నగరపాలక సంస్థలు, 116 పురపాల సంఘాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నగరపాలక సంస్థల్లోని 412 డివిజన్లు, పురపాలక సంఘాల్లోని 2 వేల 569 వార్డుల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. అయితే అప్పటికే క్యూ లైన్లలో ఉన్న వారికి కూడా ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికి సగటున 62.09 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సంగారెడ్డి, కరీంనగర్, మహబూబాబాద్ లలో ఉద్రిక్తత నెలకొంది. పలు రాజకీయ పక్షాల కార్యకర్తల మధ్య ఘర్షణలు, వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. కరీంనగర్ లో 58వ డివిజన్ లో పోలింగ్ లో అక్రమాలు

జరుగుతున్నాయని ఆరోపిస్తూ జిల్లా పరిషత్ వద్ద బీజేపీ కార్యకర్తలు ధర్నా చేశారు. పోలీసులు వారిని చెదరగొట్టారు. ఓట్ల లెక్కింపి ఎల్లుండి జరుగుతుంది.

సాయంత్రం 5 గంటలకు నల్లగొండ పురపాలక సంఘంలో 78 శాతం ఓట్లు పోలయ్యాయని, సూర్యాపేట జిల్లాలో సాయంత్రం 5 గంటల సమయానికి 74 శాతం ఓట్లు పోలయ్యాయని మా విలేకరి తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నాగర్ పురపాలక సంఘాల్లో సాయంత్రం 5 గంటలకు 78 శాతం ఓట్లు పోలయ్యాయి.

**MSV**

------------------------------

**హరిత, వేస్ట్ మేనేజ్మెంట్ పోలింగ్**

మునిసిపల్ ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంతో వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసిన హరిత, వేస్ట్ మేనేజ్మెంట్ పోలింగ్ కేంద్రాలకు ఓటర్ల నుండి విశేష ఆదరణ లభించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ.....

**బైట్: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పీటీసీ - వరంగల్**

-----------------------

**జీహెచ్ఎంసీ**

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. సైబరాబాద్, మల్కాజ్ గిరి, గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థలుగా విభజిస్తూ  మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్మెంట్ విభాగం జి.ఓ విడుదల చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ యథాతథంగా కొనసాగుతారు. సైబరాబాద్ నగర పాలక సంస్థకు శ్రీజన, మల్కాజ్ గిరి నగర పాలక సంస్థకు వినయ్ కృష్ణారెడ్డిని కమిషనర్లుగా నియమించారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రత్యేక అధికారిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ ను నియమించారు.

**డెస్క్**

------------------------

**మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు**

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించింది. MRDCL వెల్లడించిన వివరాల ప్రకారం, ఫేజ్ A1, A2లలో భాగంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు సుమారు 21 కిలోమీటర్ల మేర భూములను సేకరించనున్నారు. హైదరాబాద్, గండిపేట, గోల్కొండ మండలాల్లోని 50 ఎకరాలకు పైగా భూమి కోసం నోటిఫికేషన్ జారీ అయ్యింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువతో పరిహారం అందుకోవడానికి తమ పత్రాలను సమర్పించాలని అధికారులు యజమానులకు సూచించారు.

**పీటీసీ - హైదరాబాద్**

------------------------

**AWARDS**

రాష్ట్రానికి చెందిన పలు స్థానిక సంస్థలకు జాతీయ స్థాయిలో పురస్కారాలు దక్కాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు చేసిన కృషికి గాను 2023-24 సంవత్సరానికి పంచాయతీ రాజ్ సంస్థలకు అవార్డులు లభించినట్లు కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ తెలిపింది. గౌతమ్ పూర్, నెల్లుట్ల, కొంగట్ పల్లి, ఏపూర్ గ్రామ పంచాయతీలకు ఆరోగ్యం, నీటి సరఫరా, సామాజిక భద్రత, మహిళాభ్యున్నతి అంశాల్లో అగ్రశ్రేణి ర్యాంకులు దక్కాయి. ములుగు జిల్లా పంచాయతీక జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు దక్కింది.

**MSV**

-------------------------

**కిషన్ రెడ్డి**

నిధులు, ప్రణాళిక లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మరో మూడు మున్సిపల్ కార్పొరేషన్ల ప్రకటన చేయడం అనాలోచిత చర్య అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలు లో ఉండగా, కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు చేయడమంటే

EC నిబంధనలను అతిక్రమించడమేనని మంత్రి పేర్కొన్నారు. కొన్ని గ్రామాలను కార్పోరేషన్ల పరిధిలోకి తేవడంతో గ్రామాల్లో లబ్ధిదారులు G Ram G వంటి పథకాలను కోల్పోతారని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

**MSM**

--------------------------

**TGSRTC**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ రాష్ట్రంలోని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతుంది. ఈ నెల 14 నుంచి 16 వరకు రాష్ట్రంలోని సుమారు 43 శైవ క్షేత్రాలకు 2 వేల 243 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. వీటిలో శ్రీశైలానికి 781, వేములవాడకు 416, కీసర గుట్టకు 326, ఏడుపాయలకు 249 ప్రత్యేక బస్సులు నడుస్తాయి. శ్రీశైలానికి ఎంజీబీఎస్, జేబీఎస్ నుంచి కూడా బస్సులు ఉంటాయి. గత సంవత్సరం కంటే ఈ సారి శివరాత్రికి 208 అదనపు బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ వైస్ చైర్మన్, ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు.

**MSV**

----------------------

**SINGARENI PENSION**

సింగరేణి బొగ్గు గని కార్మికులుగా పదవీ విరమణ చేసిన వారికి ఫించన్ పెంచే అంశంపై సమాచార విశ్లేషణ చేసే అధికారిని నియమించాలని కేంద్ర బొగ్గు శాఖ నిర్ణయించింది. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బొగ్గు శాఖ అండర్ సెక్రటరీ రూపీందర్ బ్రార్ తెలిపారు. బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఫించన్ నిధిని మదింపు చేసి కార్మికుల ఫించన్ పెంచే విషయంలో సాధ్య సాద్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పదవీ విరమణ చేసిన కార్మికులకు కనీసం 10 వేల రూపాయలు ఉండేలా కృషి చేస్తున్నట్లు ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

**PTC-PDPL**

-----------------------------

**స్టాండింగ్ కమిటీ**

ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నాలుగవ దశలో భాగంగా రాష్ట్రంలో రహదారి అనుసంధానం లేని 227 ఆవాసాల్లో 642 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిపాదనలపై నిన్న సచివాలయంలో రాష్ట్ర స్థాయి సంఘం స్టాండింగ్ కమిటీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు అధ్యక్షతన సమావేశమైంది. ఇప్పటి వరకు మూడు దశలలో రాష్ట్రానికి మంజూరైన రహదారులు, వంతెనల నిర్మాణ పనులు పూర్తయ్యాయని రామకృష్ణా రావు ఈ సందర్భంగా అన్నారు.

**డెస్క్**

--------------------------------

**జీఎం**

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నిన్న డోన్ - సికింద్రాబాద్ సెక్షన్ లో రియర్ విండో తనిఖీ నిర్వహించారు. ఈ సెక్షన్ లోని ప్రముఖ స్టేషన్లను తనిఖీ చేశారు. ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనలకు సంబంధించిన భద్రతా అంశాలను సమీక్షించారు. అమృత్ స్టేషన్ పథకంలో భాగంగా కర్నూలు, జోగులాంబ గద్వాల్ రైల్వే స్టేషన్లలో కొనసాగుతున్న పనుల పురోగతిని దక్షిణ మధ్య రైల్వే జీఎం సమీక్షించారు.

**డెస్క్**

----------------------------

**మద్యం షాపులు**

మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఈ సాయంత్రం 5 గంటల నుంచి ఎల్లుండి సాయంత్రం 6 గంటలకు ఓట్లు లెక్కింపు పూర్తయ్యే వరకు మల్కాజ్ గిరి నగర పాలక సంస్థ పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. అలాగే కల్లు దుకాణాలు, మద్యం షాపులు మూసి వేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

**పీఎస్**

------------------------



**CHINTAN SHIVIR:**Ayush Minister, Prataprao Jadhav, today inaugurated the Chintan Shivir on the completion of 25 years of National Medicinal Plants Board (NMPB) in New Delhi. Speaking on the occasion, Mr. Jadhav said that the board has been dedicated to the development and promotion of medicinal plants for 25 years. He said it reflects the significant role of NMPB in linking biodiversity conservation with sustainable livelihoods and economic development.**BYTE - Prataprao Jadhav** During the event, the Minister released a booklet on the 25-year journey of NMPB and the Terrace Garden Booklet. He also released a variety of Medicinal Plants developed by the Central Institute of Medicinal and Aromatic Plants . NSD 9

**ELECTION:** Telangana Municipal Elections Witness 62.09% Voter Turnout by 3 PM. Polling for the Telangana municipal elections is progressing smoothly, with state election officials reporting a 62.09 percent voter turnout by 3:00 PM on Today, Residents across various municipalities have shown steady enthusiasm, lining up at polling stations throughout the day to cast their ballots. Officials confirmed that voting has been peaceful, with no major untoward incidents reported so far. Comprehensive security measures were implemented statewide to ensure a fair and calm electoral process. The next update regarding the polling percentage is scheduled to be released at 5:00 PM, marking the final hours of the election. MSV 9

**TENSION:** Tensions Rise in Telangana Municipal Polls, Police Lathicharge BJP Workers. The ongoing municipal elections in Telangana witnessed high tension, particularly in Karimnagar, where police resorted to a lathicharge to disperse BJP

workers gathered near the Zilla Parishad office. According to reports, six BJP members sustained injuries during the altercation. Following the incident, protesting BJP workers staged a sit-in on the main road, accusing the police of excessive force. They alleged that the police targeted them while they were attempting to protest against fraudulent voting activities reported in the 58th division. Authorities have maintained that security measures were necessary to manage the situation and ensure the polls continued, though the incident has sparked controversy over police conduct during the voting process. MSV 11



**AWARDS:** Telangana has achieved remarkable success on the national stage, with several Panchayati Raj Institutions securing top honors at National Panchayat Awards for their stellar performance in 2023 and 2024. According to a recent press release from the Ministry of Panchayati Raj, Telangana demonstrated immense leadership in Localisation of Sustainable Development Goals. For 2023 awards, the state secured top ranks in four crucial categories, with Gowthampur, Nellutla, Kongatpally, and Aipoor GramPanchayats taking first place in Health, Water Sufficiency, Social Security and Women-Friendly initiatives respectively. Furthermore, Mulugu District Panchayat achieved a national second rank, bringing significant financial incentives to state to further infrastructure development.MSV 11

**Rahul Gandhi:** Opposition leader Rahul Gandhi sharply criticized the central government during the Lok Sabha budget debate today, alleging that India succumbed to American pressure regarding a recent trade agreement. He claimed the deal exclusively benefits the United States, offering no tangible advantages to India. Gandhi further argued that the presented budget fails to address contemporary global challenges or the potential impact of artificial intelligence on

the workforce. According to him, the fiscal plan does not adequately reflect the changing economic realities facing the nation. NSD 8

**TGSRTC**:On the occasion of Maha Shivaratri on February 15, the Telangana State Road Transport Corporation (TGSRTC) has announced special bus services to facilitate devotees traveling to various shrines. According to a statement released today, the corporation will operate 2,243 special buses to 43 major Saivite temples across the state from February 14 to 16. The arrangement includes 781 buses to Srisailam, 416 to Vemulawada, 326 to Keesaragutta, and 249 to Edupayala, among others. Specific services from Hyderabad's key bus terminals, including MGBS and JBS, are dedicated to Srisailam. TGSRTC VC & MD Y. Nagi Reddy instructed officials to ensure a seamless experience, noting that this year's operation features 208 additional buses compared to last year. Field officials are authorized to deploy even more buses based on real-time passenger demand to manage the holiday rush efficiently. MSV 12



**MUSI RIVER PROJECT:** The Telangana government has officially begun the land acquisition process for the prestigious Musi River revitalization project, marking a major step toward transforming the river basin. The Musi River Development Corporation issued a formal notification to initiate the acquisition, starting with over 50 acres in the Golconda and Gandipet mandals of Ranga Reddy district. Authorities have published the list of survey numbers and villages involved, assuring landholders that compensation will be provided based on current market rates. The ambitious project spans Hyderabad, Ranga Reddy, and Medchal-Malkajgiri districts, covering 55 kilometers across 14 mandals and 46 villages. MSV 10

**SINGARENI-PENSION:** The Union Coal Ministry has decided to appoint an actuary to analyze data and assess the feasibility of increasing pensions for retired workers of Singareni Collieries Company Limited. This development follows Peddapalli MP Gaddam Vamsi Krishna, who formally requested a review and actuarial reassessment in a letter dated January 6. In a reply, Union Coal Ministry Undersecretary Rupinder Brar informed the MP that a decision to appoint an actuary was taken during the Coal Mines Provident Fund Organisation (CMPFO) trustees' meeting held on December 22 last year. The appointed actuary will evaluate the pension fund and examine possibilities for hiking the pension amount. Officials confirmed that the final decision regarding pension revision will be based solely on the report submitted by this actuary. MP Vamsi Krishna emphasized his ongoing efforts to raise the pension to 10,000 rupees promising to continue fighting for the workers' welfare based on the forthcoming report. PTC/PP 14

**CRICKET:** In T20 World Cup 2026, South Africa secured a sensational victory against Afghanistan after a thrilling match that required two Super overs to decide the outcome. After both teams were tied at 187 runs in the stipulated 20 overs, the first Super Over was called. Afghanistan set a target of 188, and a last-ball six by Tristan Stubbs for South Africa tied the Super Over once more, forcing a second one. In the second Super Over, David Miller and Stubbs propelled South Africa to a formidable 23 runs without losing a wicket. Despite Rahmanullah Gurbaz hitting three consecutive sixes during the chase, Afghanistan was restricted to 19 runs for the loss of two wickets. South Africa's bowlers held their nerve in the final moments, clinching a nerve-wracking win against Afganistan. Later in the day, England will take on West Indies in the Group 'C' match at Wankhede Stadium, Mumbai from 7 PM. NSD 12



**PM-ASSAM:** Prime Minister Narendra Modi is scheduled to visit Assam on 14th February to inaugurate several projects. He is set to create a historic moment during his Assam visit as he will land and take off from the Northeast’s first highway-based emergency landing strip at Chabua on the Dibrugarh-Moran stretch

at Dibrugarh district in morning. According to official sources, the Prime Minister will first arrive at the Chabua Air Force Base and then proceed to Moran, where he will land on the specially developed highway airstrip. Several fighter jets are also expected to land as part of the programme, while some will conduct fly-pasts. Prime Minister Modi will also inaugurate newly constructed Kumar Bhaskarvarman Bridge over Brahmaputra, connecting Guwahati and North Guwahati. The PM will also launch hyperscale data centre at Amingaon. NSD 11

**PAKISTAN ATTORNEYS:** The sentencing of Pakistani human rights attorneys Imaan Mazari and Hadi Ali Chattha to 17 years in prison has drawn sharp condemnation from the United Nations, the European Union, and international rights groups. Convicted in January under the Prevention of Electronic Crimes Act for social media posts critical of state institutions, critics argue the case represents a dangerous escalation in suppressing dissent and legal advocacy. The UN Human Rights Office stated that criminal sanctions for peaceful expression violate international law, while Amnesty International demanded the couple's immediate release, calling the convictions politically motivated and part of a broader pattern of harassment against activists. NSD(URDU) 10

**ELECTIONS CONCLUDE:** Polling for the municipal elections across 116 municipalities and 7 corporations in Telangana officially concluded at 5:00 PM today, after beginning peacefully at 7:00 AM. While officials allowed voters already within the premises by closing time to cast their ballots, the day saw a surge in tensions during final hours. Despite extensive security arrangements aimed at ensuring a peaceful process, sporadic clashes and verbal altercations occurred between workers of major political parties across various regions. Authorities had to intervene in several instances where party leaders confronted police officers, bringing the situations under control swiftly to ensure the voting process continued. Following the

conclusion of polling, all electronic voting machines are being secured, with the counting of votes scheduled for February 13. MSV 11



-

-

-

**HEADLINES**

1. Telangana Municipal Elections Concludes, by 3 PM 62.09% Voter Turnout recorded, few sporadic incidents reported.
2. Telangana Panchayats Shine Nationally with Multiple Awards for Development Excellence.
3. TGSRTC Announces 2,243 Special Buses for Maha Shivaratri festival.
4. South Africa Triumphs Over Afghanistan in Dramatic Double Super Over

**ORDER**

ELECTION CONCLUDES – ELECTION – TENSION - – MUSI RIVER - AWARDS

**BREAK**

TGSRTC - SINGARENI PENSION – PM ASSAM - RAHUL GANDHI – CHINTAN SHIVIR – PAKISTAN ATTORNEY'S – CRICKET – OTHER ITEMS IF ANY….